




శనివారం 16-5-2026 పేజీలు : 7

## ధాన్యం కొనుగోళ్లపై జిల్లా

# యంత్రాంగానికి కలెక్టర్ అలర్ట్

- ధాన్యం తరలింపులో ఆలస్యం చేస్తే చర్యలు తప్పవు
- క్షేత్రస్థాయిలోనే అధికారులు ఉండాలి
- కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రత్యేక ఫోకస్

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 15:**మెదక్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నిల్వ విధానం, రవాణా ఏర్పాట్లు, తూకం ప్రక్రియ తదితర అంశాలను సమీక్షించారు. ధాన్యం కేంద్రాలకు చేరిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రవాణా విషయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 4లో...




## రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమల

# ఏర్పాటుకు ప్రోత్సాహం

- తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- తొగర్ పల్లిలో కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం
- కేజేఎస్ ఫుడ్ ఇండస్ట్రీకి భూమి పూజ చేసిన మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహా
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా -1500 మంది మహిళలకు ఉపాధి-టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి
- సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలు తీసుకువచ్చాం -టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

3 లో..

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పరిశ్రమల స్థాపనకు పూర్తి ప్రోత్సాహాన్నిస్తున్నాయని, తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహాలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీ కేజెఎస్ ఇండియా యూనిట్ కు మంత్రులు భూమి పూజ చేశారు.

# తూప్రాన్‌లో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక బడ్జెట్

- ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు-మున్సిపల్ సమావేశంలో రూ.35.70 లక్షల కేటాయింపు
- పైప్‌లైన్ మరమ్మతులు, కొత్త లైన్ల ఏర్పాటు వేగవంతం-నీటి సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి

మిగతా 5లో...




# దొంగ అరెస్ట్ 1 బైక్, 2 ఆటోలు స్వాధీనం

- రాయికోడ్ పోలీసుల చాకచక్యం..
నిందితుడిపై పాత నేరాల చిట్టా

5 లో..



# ఆగిన ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ బిల్లు

**-సకాలంలో బిల్లులు రాక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరేషాన్-ఫైనల్ ఫోటో కొట్టి నెలలు గడుస్తున్నా బిల్లులు రావడం లేదు -2లక్షలు చెల్లించాల్సిన మూడవ విడత బిల్లులోనూ లక్షా నలభై వేలే చెల్లింపు-60 వేలు ఉపాధి హామీ పథకం తో ముడిపెట్టిన ప్రభుత్వం -ఇంకుడు గుంత, మరుగుదొడ్డి అంటూ కొర్రీలు -ఇంటి నిర్మాణం కోసం చెసిన అప్పులకు మిత్తులు కట్టాల్సి వస్తుందంటున్న లబ్ధిదారులు**




**అందోలు మే15, (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇండ్ల నిర్మాణం పూర్తయినా ఫైనల్ బిల్లు ఆగడంతో ఈ పథకం ఫైనల్ బిల్లు విషయంలో అభాసుపాలవుతుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నాలుగు విడతలుగా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసేందుకు ప్రణాళిక జరిగింది. అయితే మొదటి రెండు విడతలైన బేస్ మెంట్, స్లాబ్ లెవెల్ పూర్తయిన వెంటనే ఒక లక్ష చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం వెనువెంటనే డబ్బులు జమ చేసింది. అయితే మూడు, నాలుగవ బిల్లుల చెల్లింపు విషయంలో మాత్రం ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తుంది. మొదట్లో ప్రభుత్వం నిర్ణయించిన ఆయా దశలు పూర్తయిన వారంలోగా పేమెంట్ జరగడంతో ఈ పథకం పట్ల లబ్ధిదారులనుండి మంచి స్పందన వచ్చింది. ఈ కారణం చేతనే కొత్తగా ఇండ్లు నిర్మించుకునేందుకు అనేకమంది లబ్ధిదారులు ముందుకు వచ్చారు. అయితే బిల్లుల చెల్లింపు విషయంలో ఆ వేగం చివరి రెండు విడతల్లో కనిపించక లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం కింద అందాల్సిన ఐదు లక్షల ఆర్థిక సాయం పూర్తిగా అందక పలుచోట్ల అప్పులు చేసి మరీ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. రెండు మూడు వారాల్లో వస్తుందనుకున్న బిల్లులు రాక నెలలు గడుస్తుండటంతో చేబదులుగా తెచ్చుకున్న సొమ్ముకు మిత్తులు చెల్లించాల్సి వస్తుందని ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారు వాపోతున్నారు.

**స్లాబు బిల్లు సగమే అందింది:**
ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో మూడవ దశలో అందాల్సిన రెండు లక్షల ఆర్థిక సహాయం మొదట్లో పూర్తిగా అందగా ఉపాధిహామీ పథకంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అనుసంధానించిన తర్వాత 1,40,000 రూ లబ్ధిదారులకు అందింది. మిగతా 60 వేలు అందాలంటే అనేక కొర్రీలు పెడుతున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నట్లుగా వారానికి ఒక్కొక్కరికి రూ.1200 చొప్పున చెల్లింపులు చేస్తూ రూ.30వేల వరకు చెల్లింపులు చేస్తున్నారు. ఆ కుటుంబం అప్పటికే ఉపాధిహామీ ద్వారా కొన్ని పని దినాలను పూర్తి చేసి ఉంటే వారికి పేమెంట్ పూర్తిగా జరగడం లేదు. మరో 12 వేల రూపాయలు మరుగుదొడ్డి నిర్మాణం కోసం, రూ.6వేలు ఇంకుడు గుంత నిర్మాణం కొరకు చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే మరో 12 వేల రూపాయలు ఏ విధంగా చెల్లిస్తారన్న సమాచారం అధికారుల వద్ద కూడా లేకపోవడం విచారకరమైన విషయం.


**ఫైనల్ ఫోటో క్యాప్చర్ చేసి నెలలు గడుస్తున్నా బిల్లు అందలేదు:**
అందోలు మండలం రూరల్ పరిధిలో 329 ఇల్లు మంజూరు కాగా అందులో నిర్మాణాలు ప్రారంభించిన ఇండ్ల సంఖ్య 276 కాగా అందులో సింహ భాగం చివరి దశలో ఉన్నాయి. అందులో కొన్ని నిర్మాణాలు పూర్తయి ఫైనల్ ఫోటో కూడా అప్లోడ్ చేసి రెండు మూడు నెలలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల స్పందన:**
ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక సహకారం విషయంలో ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారు ఆశం లక్ష్మీ రవి లను ప్రజా జ్యోతి


Applicant Details ×

| Stage | Amount | Account No. | UTR |
|---|---|---|---|
| Basement Level | 100000 | 34955572946 | 1808 |
| Walling | 100000 | 34955572946 | 8092 |
| Slab laid | 200000 | 34955572946 | 2909 |
| Completion | -- | -- | -- |

Application Status :
ge payment approved by MD and
payment done,RL stage payment



Applicant Details ×

Finishing Completed - Plastering, Doors, Colour Washing Photos(Captured as on date: 20/04/2026)

Stage Wise Payment Details:

| S.No | Stage | Amount | Account No. |
|---|---|---|---|
| 1 | Basement Level | 100000 | ---- |
| 2 | Walling | 100000 | 34680311837 |
| 3 | Slab laid | 140000 | 34680311837 |
| 4 | Completion | -- | -- |

Application Status :
BL stage payment approved by MD and bank payment done,RL stage payment approved by MD and bank payment done,RC stage payment approved by MD and bank payment done,COMP stage payment pending for MD approval


Stage Wise Verification Date ×

| Verified Users | Date & Time |
|---|---|
| PS | 08/04/2026 11:04:38 AM |
| AE | 09/04/2026 02:35:46 PM (Approved) |
| PD | 25/04/2026 10:28:29 AM (Approved) |
| Collector | 30/04/2026 04:34:34 PM (Approved) |
| EE | 01/05/2026 11:11:13 AM (Approved) |
| CE | 02/05/2026 08:24:31 AM (Approved) |
| MD | --, |

స్పందన కోరగా తమకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి మూడు విడతల్లో 4లక్షలు అందాయని కానీ ఫైనల్ బిల్లు మాత్రం అందలేదని చెప్పారు. తమ ఇంటి నిర్మాణం పూర్తయి సుమారు రెండు నెలలు గడుస్తున్నా బిల్లు రాకపోవడం నిరాశకు గురి చేస్తుందన్నారు. మరో లబ్ధి దారు వని సంతోష మాట్లాడుతూ తమకు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు 3లక్షల 40వేలు బ్యాంకు ద్వారా అందగా మరో30వేలు ఉపాధి హామీ బిల్లుల ద్వారా చెల్లింపులు జరిగాయి ఇంకా లక్షా 30వేలు రావాల్సి ఉంది అన్నారు. ప్రభుత్వం నుండి అందుతుందనుకున్న ఆర్థిక సాయం సకాలంలో అందక కొందరు లబ్ధిదారుల నిర్మాణ పనులు నిలిపివేసుకుంటే, మరికొందరు అప్పులు చేస్తున్నారు. నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే ప్రభుత్వ సాయం అందుతుందని చేబదులుగా తెచ్చుకున్న సొమ్ముకు మిత్తులు కట్టాల్సి వస్తోందని ఇంకొందరు లబ్ధిదారులు వాపోతున్నారు.

**తలకు మించిన భారంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం :**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 5లక్షల ఆర్థిక సాయం అందిస్తుండగా ఏకకాలంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మొత్తంలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతుండడంతో డిమాండ్ కారణంగా నిర్మాణ ఖర్చులు అమాతం పెరిగిపోయాయి. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు లబ్ధిదారులు సొంతంగా మరో 5 నుండి 8లక్షలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

**హౌసింగ్ ఏఈ కె.శ్రీనివాస్:**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోని నాలుగు దశల్లో పని పురోగతిని తెలుపుతూ ఫోటోలు అప్లోడ్ చేస్తాం కానీ బిల్లుల చెల్లింపు విషయం మా పరిధి కాదు. కొన్ని చోట్ల ఇంకా ఫైనల్ బిల్లు అందలేదనే కంప్లయింట్స్ ఉన్నాయి. అయితే ఫైనల్ బిల్లు ఎందుకు ఆగిందో తమకు తెలవదు అన్నారు.

ఎంపిడిఓ అందోల్:
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారం మూడు విడతల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెల్లింపులు వేగవంతంగా జరిగాయి. అయితే నాలుగో విడత పేమెంట్ అందలేదని గత నెలలో మాకు ఫిర్యాదు అందింది. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. మరికొన్ని గ్రామాల నుండి కూడా ఫైనల్ బిల్లు అందలేదని కంప్లైంట్స్ వస్తున్నాయి. శుక్రవారం జరిగే కలెక్టర్ సమావేశంలో దీనిపై చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం అని ఎంపిడిఓ అన్నారు.

**నిబంధనలు సడలింపు :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటీవలే కొన్ని నిబంధనలు సవరించినట్లు తెలిపారు. ఇంటి ప్లాస్టరింగ్ పూర్తయి మెయిన్ డోర్ తో పాటు, కిటికీలకు గ్రిల్స్, ఇంటికి సున్నం వేసుకుంటే ఫైనల్ ఫోటో క్యాప్చర్ జరుగుతుందని తెలిపారు. లోపలి డోర్లు, కిటికీల డోర్లు కచ్చితంగా బిగించాలనే నిబంధన లేదన్నారు. బండలు, వైరింగ్ ఫైనల్ బిల్లు వచ్చిన తర్వాత పూర్తి చేసుకోవచ్చన్నారు. ఫైనల్ ఫోటో క్యాప్చర్ చేసే విషయంలో ఎక్కడైనా జాప్యం జరిగితే తమను సంప్రదించవచ్చని ఎంపిడీవో పేర్కొన్నారు.

**రెండో విడత ఇందిరమ్మ ఇండ్లపై ప్రభావం :**
మొదటి విడతలో మంజూరైన ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికీ కొన్ని ప్రారంభ దశలో ఉన్నాయి. మరికొందరు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నిర్మాణాలకు ముందుకు రాలేదు. పైగా చివరి రెండు విడతల బిల్లులు పొందడంలో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సకాలంలో బిల్లులు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే జూన్ 2న ప్రారంభమయ్యే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎంతమంది లబ్ధిదారులు ముందుకు వస్తారో అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రారంభంలో ఈ పథకం మంచి ప్రజాదరణ పొందినా ప్రస్తుతం బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యం కారణంగా పథకంపై ప్రజాభిప్రాయం మారుతోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అబాసుపాలు కావద్దు అన్నా.. రెండో విడత సజావుగా కొనసాగాలి అన్నా.. ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణాలు పూర్తయిన ఇండ్ల బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, త్వరితగతిన బిల్లులు చెల్లించాలి. అయితే ప్రభుత్వం ఏ మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టకుండా చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే!

## హుగ్గెల్లీ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**- సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి**



**జహీరాబాద్, మే 15( ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని హుగ్గెల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ అభివృద్ధి, గ్రామ సమైఖ్య గ్రూపుల సమీక్షా సమావేశం సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభి వృద్ధిలో మహిళా సంఘాల పాత్ర కీలకమని, మహిళా సాధికారత ధ్యేయంగా గ్రామ సమైఖ్య గ్రూపులు బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అక్కడ పారిశుద్ధ్య లోపం లేకుండా చూడటంతో పాటు విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. గ్రామ ప్రగతికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతి నిధులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ నీటిలో స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి




వెల్దుర్తి -మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 15:మెదక్ జిల్లా మాసాయిపేట గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగోల్ల భాను (16) మరియు జాల నందకిషోర్ (17) అనే ఇద్దరు విద్యార్థులు శుక్రవారం ఉదయం హకీంపేట్ గ్రామ శివారులోని క్వారీలో నీటిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు.స్థానికుల సమాచారం మేరకు ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిసింది. స్నానం చేస్తున్న సమయంలో లోతైన నీటిలో చిక్కుకుని ఇద్దరూ బయటపడలేకపోయినట్లు సమాచారం. విషయం తెలిసి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ ఘటనపై మృతుడు నాగోల్ల భాను తండ్రి స్వామి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చేగుంట సబ్ ఇన్‌స్పెక్టర్ జి చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. మృతిదేహాలను పోస్టుమార్టం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే15:**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించారు.ఇందులో భాగంగా మే 15న గ్రంథాలయ దినోత్సవాన్ని శివ్వంపేట శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం గ్రంథాలయ పాలకురాలు డి.అర్చన ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం,గ్రామపంచాయతీ సభ్యులతో కలిసి తిలకించారు.స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం చైర్మన్ సువాసిని రెడ్డిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ సువాసిని రెడ్డి మాట్లాడుతూ యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రంథాలయ వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అన్నారు.గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలతో పాటు సాహిత్యం,చరిత్ర,విజ్ఞాన శాస్త్రం,నూతన వ్యవసాయ పద్ధతులు,ఆరోగ్యం,వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.యువత సెల్‌ఫోన్‌కు ఎక్కువ సమయం కేటాయించకుండా పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్,గ్రంథాలయపాలకులుడి.అర్చన,యాదగిరి,గ్రామపంచాయతీ సభ్యులు,పాఠకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

- తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- తొగర్ పల్లిలో కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం
- కేజేఎస్ ఫుడ్ ఇండస్ట్రీకి భూమి పూజ చేసిన మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహా
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా -1500 మంది మహిళలకు ఉపాధి-టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి
- సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలు తీసుకువచ్చాం -టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పరిశ్రమల స్థాపనకు పూర్తి ప్రోత్సాహాన్నిస్తున్నాయని, తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీ కేజెఎస్ ఇండియా యూనిట్ ×× కు మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్--××కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతు... తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహా వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధిని కల్పించే విధంగా కంపెనీలను ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇంత పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేసిన కేజెఎస్ ఇండియా డైరెక్టర్లు గిరీష్ జైన్, సిపి. రాంకా మంత్రి అభినందించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు బీహెచ్ఈఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజేఎస్ డైరెక్టర్లు గిరీష్ జైన్, సిపి. రాంకా, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, టీజీఐఐసి ఎండి శశాంక్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కంపెనీ సిబ్బంది, పాల్గొన్నారు.




# పోలీసుల చాకచక్యంతో బైక్, ఆటో రిక్షా దొంగ అరెస్ట్




**రాయికోడ్ మే 15 (ప్రజా జ్యోతి):**
పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ మరియు ఆటో రిక్షా దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ నెల 9వ తేదిన సంగాపూర్ గ్రామానికి చెందిన కాపాడి సుమన్ గౌడ్ తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసులు తీవ్రంగా శ్రమించి హైదరాబాద్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నారాయణఖేడ్ ర్యాకల్ గ్రామానికి చెందిన పండరి గౌడ్‌గా గుర్తించారు. విచారణలో అతని వద్ద నుండి మరో రెండు ఆటో రిక్షాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా నిందితుడు చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఏటీఎం చోరీ కేసు, నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు ఆభరణాల చోరీ కేసు,బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలయ చోరీ కేసులతో పాటు మరెన్నో కేసుల్లో వాంఛనీయ నిందితుడిగా ఉన్నట్లు వెల్లడైంది. పోలీసులు సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని పట్టుకొని కోర్టులో హాజరు పరచగా,కోర్టు అతనికి రిమాండ్ విధించిందని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో సేవకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది

**-అసత్య ప్రచారాలతో పార్టీకి నష్టం చేయొద్దు-పదవుల కోసం కాదు, పార్టీ సిద్ధాంతాల కోసం పని చేయాలి**

**-నాచారం గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త**

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 15:**
మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో తూప్రాన్ మార్కెట్ కమిటీ ఏర్పాటు విషయంలో గజ్వేల్ కాంగ్రెస్ ఇంచార్జ్ నర్సారెడ్డిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త స్పష్టం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసినందుకే నాకు అవకాశం వచ్చింది తప్ప ఎలాంటి డబ్బులు, ముడుపులు లేవని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ పార్టీని బలహీనపర్చే ప్రయత్నాలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. **ఫిర్యాదుల రాజకీయాలు కాదు... పోరాట రాజకీయాలు చేయాలి"**:పార్టీలో వర్గ విభేదాలు సృష్టిస్తూ అధిష్టానానికి ఫిర్యాదులు చేయడం వల్ల పార్టీకి నష్టం తప్ప ప్రయోజనం ఉండదన్నారు. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. **పదవి రాకపోతే విమర్శలు చేయడం సరైంది కాదు**:పదవులు వచ్చినప్పుడు మంచివాళ్లు, రాకపోతే విమర్శలు చేయడం రాజకీయ సంస్కృతి కాదన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. కొత్తవారు పార్టీలో చేరితేనే పార్టీ మరింత బలపడుతుందనిపేర్కొన్నారు. **అర్హత ఉన్నవారికే అవకాశాలు**:కొత్త



– పాత అనే తేడా లేకుండా అర్హత, సేవాభావం ఉన్నవారికే పార్టీ పదవులు ఇస్తుందని తెలిపారు. ఓపికతో పనిచేస్తే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. **సీనియర్లను గౌరవించే నాయకత్వమే కాంగ్రెస్ బలం**:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వయసులో చిన్నవారైనా సీనియర్ నాయకులను గౌరవిస్తూ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. అదే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మామిళ్ళ కృష్ణ ముదిరాజ్, వెంకటేశం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, జుక్కిడి ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ వెంకటేష్‌తో పాటు ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ అలర్ట్

**-ధాన్యం తరలింపులో ఆలస్యం చేస్తే చర్యలు తప్పవు**

**-క్షేత్రస్థాయిలోనే అధికారులు ఉండాలి**

**-కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రత్యేక ఫోకస్**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 15:**మెదక్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నిల్వ విధానం, రవాణా ఏర్పాట్లు, తూకం ప్రక్రియ తదితర అంశాలను సమీక్షించారు. ధాన్యం కేంద్రాలకు చేరిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రవాణా విషయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్లు, తూకం యంత్రాలు, తాగునీరు, శుభ్రపరిచే పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులు కూడా నాణ్యమైన, శుభ్రమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి ప్యాడీ క్లీనింగ్ మిషన్లు తెప్పించి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా సాగాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం రైతుకు మద్దతు ధరతో పాటు ఇబ్బందులేని కొనుగోలు వ్యవస్థ అందించడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# తెల్లవారక ముందే బెల్ట్ షాపుల దండ

**- ఎక్సైజ్ అధికారుల మామూళ్ల మత్తే నిదర్శనం అంటున్నారు ప్రజలు - విచ్చల విడిగా బెల్ట్ షాపులు - మద్యం తాగిన మత్తులో గొడవలు - బెల్ట్ షాపులకు అనుమతి లేకుండా పట్టించుకోని సంబంధిత ఎక్సైజ్ అధికారులు**

**- నెలవారి మామూలే ఎక్సైజ్ అధికారులకు కారణం అంటున్న వ్యాపారస్తులు**



**మనోహరాబాద్, మే 15 = ప్రజా జ్యోతి ):**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ఇష్టారిథిలం బెల్ట్ షాపుల అమ్మకాలు జరుగుతున్నాయి. తెల్లవారకముందే కిరాణా షాపులలో ఇతరత్రా బెల్ట్ షాపులో లలో మద్యం అమ్మకాలు జరుగుతుండడంతో తాగిన మత్తులో మద్యం ప్రియులు పలు గొడవలకు దారితీస్తున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే వైన్ షాప్ నుంచి బెల్ట్ షాపులకు మద్యం విక్రయించరాదు. అలాంటిది సంబంధిత ఎక్సైజ్ అధికారులు తన వంతు బాధ్యతగా నెలవారీ మామూలు తీసుకొని బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం. పారిశ్రామిక వాడల్లో బీహార్ ఇతర రాష్ట్రలకు చెందిన వారు తెల్లవారకముందే మద్యం సేవించి పలు పరిశ్రమల్లో విధులకు హాజరవుతున్నారని పలు పారిశ్రామికవేత్తలు టీజీఐసీ యజమాన్యానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజు విచ్చలవిడిగా మద్ద మమకాలు చేసి హిస్టారీతిలో ఒక క్వార్టర్ నుంచి పైచిలుకు అధిక వసూలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఎక్సైజ్ ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో శూన్యం కావడమే ఇలాంటి వాటికి దారితీస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తు వేడి బెల్ట్ షాపులను తగ్గించేలా చూస్తే ఎంతో బాగుంటుందని ప్రజలు వాపోతున్నారు.

**ఎక్సైజ్ అధికారుల వివరణ**

అనుమతి లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ముస్తఫా అన్నారు. బెల్ట్ షాపులకు వైన్ షాపులకు సంబంధం ఎలాంటి ఉండవని ఇల్లీగల్ దందాగా కొనసాగితే వైన్ షాప్ అని తేడా లేకుండా బెల్ట్ షాప్ అని చూడకుండా ఎక్సైజ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ ముస్తఫా ప్రజా జ్యోత్తో, తెలిపారు.

# సేంద్రియ ఎరువులతోనే మెరుగైన పంటలు

**-రైతులతో ముఖాముఖి నిర్వహించిన వ్యవసాయ నిపుణులు**

**-శాస్త్రవేత్తలు డాక్టర్ సునీత దేవి, డాక్టర్ రజనీ దేవి**

**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 15:**
మాసాయిపేట్ మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సునీత దేవి, డాక్టర్ రజనీ దేవి పాల్గొని రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత దేవి మాట్లాడుతూ రైతులు ఎరువులను అవసరమైన మోతాదులోనే వినియోగించాలని, అధికంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పెట్టుబడి ఖర్చులు పెరిగి పంటలకు రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువవుతాయని తెలిపారు. నేలల నాణ్యతను కాపాడేందుకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. డాక్టర్ రజనీ దేవి మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను ఎంపిక చేసుకొని సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని తెలిపారు. అలాగే నీటిని పొదుపుగా వినియోగిస్తూ, పురుగుమందులను అవసరమైన మేరకే వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచితే నేల



సారవంతం మెరుగుపడి అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెట్ల తిమ్మాయిపల్లి సర్పంచ్ అంసీ మనోహర్, నడుమి తాండ సర్పంచ్ రాములు, ఉప సర్పంచులు సర్దాం హుస్సేన్, సురేష్, ఏఈఓ రజిత, పంచాయతీ సెక్రటరీ రమేష్, శ్రీకాంత్, రైతులు మోహన్, బాలకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గొట్టిముక్కల తాండ సమీపంలో బోల్తా పడిన వరి కోత యంత్రం

**- స్వల్ప గాయాలతో బయటపడ్డ సిబ్బంది**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 15:** శివ్వంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కల తాండ వద్ద వరి కోతకు వెళ్తున్నహార్వెస్టర్‌మిషన్ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం,వరి పొలంలో కోత కోసం వెళ్తున్న హార్వెస్టర్ అదుపుతప్పి బోల్తా పడింది.ప్రమాద సమయంలో యంత్రంలో ఉన్న సిబ్బంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు.స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సురక్షితంగా బయటకు తీశారు.పెద్ద ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## రైతులకు అండగా నిలిచిన ప్యాక్స్ చైర్మన్

**- లారీల ఏర్పాటుతో ధాన్యం తరలింపు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 15:** శివ్వంపేట మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యం తరలింపుకు వాహనాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.ఈ విషయాన్ని గుర్తించిన శివ్వంపేట మండల ప్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి వెంటనే స్పందించారు.రహదారిపై వెళ్తున్న లారీలను ఆపి,కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని సెంట్రల్ రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకు ఆయన తీసుకున్న చర్యలను రైతులు హర్షించారు.ప్యాక్స్ చైర్మన్ చొరవను అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,సొసైటీ సీఈఓ గొల్ల మధు యాదవ్,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,రైతులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత సదస్సు బీబీపేట్ లో నిర్వహణ

**- కోఆర్డినేటర్ విజయ్**

**కల్హే ర్. 15.మే.,ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం బీబీపేట గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ఇంక్లూషన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పీఎంజేజేబుక్ , ప్ర?మసబ్య , అపీ 38 సామాజిక భద్రత పొందాలని కోఆర్డినేటర్ విజయ్ సూచించారు. కార్యక్రమంలో మండల అసోసియేట్ భూమేష్, ఐకేపీ సీసీ బేబీ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.




# పిల్లుట్ల గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 15:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు పిల్లుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.తలారి వీరేశంకు రూ. 60,000,బబ్బూరి అశోక్‌కు రూ. 17,500 సీఎంఆర్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ పెద్దపులి ఆంజనేయులు,వార్డు సభ్యులు పిల్లి మధు,తలారి హనుమంతు,మాజీ వార్డు సభ్యులు కర్ణాకర్ రెడ్డి,యువ నాయకులు దినేష్ రెడ్డి,గుర్రాల బాలేష్,పిల్లి సుధాకర్,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రవీందర్,కాంగ్రెస్ నాయకులు పిల్లి సత్తయ్య,కమ్మరి వినయ్,ముస్కూరి కన్నయ్య,సంద్ర విష్ణు,బండారి శ్రీకాంత్,పిల్లి ప్రవీణ్,మస్కూరి ప్రవీణ్,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక బడ్జెట్

**-ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు-మున్సిపల్ సమావేశంలో రూ.35.70 లక్షల కేటాయింపు**

**-పైప్‌లైన్ మరమ్మతులు, కొత్త లైన్ల ఏర్పాటు వేగవంతం-నీటి సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి**






**తూప్రాన్(ప్రజాజ్యోతి):మే 15:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో నీటి సమస్యల పరిష్కారం కోసం రూ.35 లక్షల 70 వేల బడ్జెట్‌ను కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి వెల్లడించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాత పైప్‌లైన్‌లను మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# దొంగ అరెస్ట్ 1 బైక్, 2 ఆటోలు స్వాధీనం

**-రాయికోడ్ పోలీసుల చాకచక్యం.. నిందితుడిపై పాత నేరాల చిట్టా**




**రాయికోడ్ మే 15 (ప్రజా జ్యోతి) :** రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతనం కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి ఒక బైక్‌తో పాటు రెండు ఆటో రిక్షాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 9వ తేదీన సంగాపూర్ గ్రామానికి చెందిన కాపాడి సుమన్ గౌడ్ తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎం. చైతన్య కిరణ్ సీసీటీవీ ఫుటేజీలు మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా, అతని వద్ద నుండి ఒక బైక్‌తో పాటు రెండు ఆటో రిక్షాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.అరెస్టైన నిందితుడు నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన పందరి గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. నిందితుడిపై గతంలో కూడా పలు చోరీ కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఏటీఎం చోరీ కేసు, నారాయణఖేడ్ పరిధిలో బంగారు ఆభరణాల చోరీ కేసు, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలయ చోరీ కేసులతో పాటు మరికొన్ని కేసుల్లో కూడా అతడు నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన రాయికోడ్ ఎస్ఐ ఎం. చైతన్య కిరణ్ మరియు పోలీసు సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ పారితోష్ పంకాజ్ అభినందించారు.